## ప్రజల పౌర హక్కులపై అవగాహన

**కుల వివక్షను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : జిల్లా ఎస్పీ యోగేష్ గౌమ్**



పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, మార్చి31 ప్రభాతవార్త:** ప్రతినెల చివరి తేదీన పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్‌డే)నిర్వహించడం జరుగుతుందని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం కులవివక్ష ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికి అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను, అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు ఎస్సీ, ఎస్టీ కులాల వారిని చైతన్య పరచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించేందుకు పోలీస్‌శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం విశిష్టత, వినియోగించే విధానం గురించి పిఓఎ (పోక్సో చట్టం), పిసిఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేసే విధానంగురించి అవగాహన కల్పించివారిలో చైతన్యంఉంటుందనిఅన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకాకుల వివక్ష అంటరానితనం దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కుల మతాల్లో తేడా లేకుండా అందరు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లోక రక్షకుని బోధనలు సమాజ హితం

**-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త:**లోక రక్షకుడు అయిన యేసు క్రీస్తు ప్రభువు శిలువు వేసిన తర్వాత తిరిగి మళ్లీ మూడు రోజుల అనంతరం లోక కళ్యాణం కోసమే తిరిగి ప్రజలను రక్షించడానికి వచ్చిన ఈ రోజు ఎంతో శుభదినమని నాగం ్కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఈస్టర్ పర్వదిన వేడుకలను పురస్క రించుకొని బిజనపల్లి చర్చిలో నిర్వహించిన కార క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవ జన్మ ఎంతో పవ్రిత్రమైందని, ఆయన చూపిన సన్మార్గంలో నడు వాలని భక్తులకుపిలుపునిచ్చారు. యేసుక్రీస్తు బోధనలు సమాజహితమన్నారు. అనంతరం ఎమ్మెల్యేను క్రైస్తవ సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్యే ఈస్టర్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు ఉన్నారు.

## నేడు అచ్చంపేటలో బూత్ లెవల్ ఎజెంట్ శిక్షణ కార్యక్రమం: ఎమ్మెల్యే

**కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో నాగర్‌కర్నూల్ రోడ్డులోని ఏసీఆర్ గార్డెన్స్‌లో సోమవారం ఉదయం 9 గంటలకు కల్వకుర్తి, అచ్చంపేట నియోజక వర్గాల్లోని బూత్ లెవల్ ఎజెంట్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్, ఏఐసీసీ సెక్రటరీ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిలు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. వీరితో పాటు పలువురు ఎమ్మె ల్యేలు, ప్రజాప్రతినిధులు విచ్చేస్తున్నారని, శిక్షణ సమావేశానికి కల్వకుర్తి, అచ్చంపేట నియోజక వర్గాల బూత్ లెవల్ ఎజెంట్లు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

**వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్**



వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి31 ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో తాగునీటికి ఇబ్బం దులు రానీయొద్దని మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ సిబ్బందిని అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ పట్టణంలోని 21వ వార్డులోని, శేషాద్రినగర్‌లో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ ఆదివారం పర్యటించారు. తన సొంత వార్డులో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ వార్డులో మంచినీటి, వీధి దీపాలు, మురుగునీటి, రోడ్డు సమస్యలపై తిరిగి పరిశీలించారు. సంబంధిత అధికారులతో చర్చించి తమ సమస్యలను పూర్తి చేస్తానని చెప్పారు.

## పూర్తికాని బిటిరోడ్డు.. తప్పని ఇక్కట్లు!

**కొల్లాపూర్, మార్చి 31 ప్రభాతవార్త:** ప్రారంభం ఘనం.. పనులేమో శూన్యం. సరిగ్గా ఐదు నెలల క్రితం ఎన్నికల ముందు పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో కొల్లాపూర్ పెబ్బేరు వెళ్లే ప్రధాన రహదారిపై తాత్కాలిక మరమ్మతులుగా భావించి సుమారు ప్రధాన రహదారిని కిలోమీటరు మేర పూర్తిగా తవ్వి వదిలేశారు. నాటినుంచి నేటివరకు రెండు వరుసల బిటి రోడ్డు నిర్మాణానికి నోచుకోక, ఒకవైపు కంకర తేలి తవ్విన రోడ్డు మరోవైపు గుంతలు పడి ఉన్న సింగిల్ రోడ్డు, మరమ్మతుల పేరుతో నాటి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మంజూరు చేయించారు. హడావుడిగా ఎన్నికల ముందు పనులు ప్రారంభించి ఇక అక్కడితో వదిలేయడం జరిగింది. ఎన్నికల తర్వాత ఫలితాలు తారుమారు కావడంతో రాష్ట్రంలో, స్థానిక నియోజకవర్గంలో అధికార ప్రభుత్వం మారడంతో ఎక్కడ పనులు అక్కడ నిలిచిపోవడం జరిగింది. దీంతో రాజకీయ గ్రహణమో, లేక నిండా అధికారుల, పాలకుల నిర్లక్ష్యమో కానీ సామాన్య ప్రజలకు మాత్రం ప్రతిరోజు దినదిన గండంగా గడుస్తుంది. జటప్రోలు గ్రామంలో గ్రామం ఇరువైపులా ఉన్న డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ప్రయాణీకులకు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రమంత్రి జూపల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గానికి ప్రధాన రహదారి కావడంతో మంత్రి జూపల్లి చొరవ తీసుకొని కొల్లాపూర్ నుంచి పెబ్బేరు వరకు గల రోడ్డు మరమ్మతులు, ప్యాచ్‌వర్క్ పూర్తిచేసి సిగ్నల్, సూచికల బోర్డులు సైతం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు భావిస్తున్నారు.

## కల్వరి కొండపై ఈస్టర్ డే

**జడ్చర్ల, మార్చి 31 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో కల్వరి కొండపై ఈస్టర్ సండే సూర్యోదయ ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు. యునైటెడ్ క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జయ యేసు కుమార్ సందేశం అందించారు. ఈస్టర్ సండేను పురస్కరించుకొని పట్టణంలోని కల్వరి కొండపై క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపన చేశారు. మరణమును జయించిన జైశిలుడు యేసు క్రీస్తు ప్రభువు వారిని క్రీస్తు ఈ లోకంలో జీవించిన జయ జీవితం మనం కూడా కలిగి జీవించాలని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక బేతని ఎంబి చర్చి పాస్టర్ రెవ॥ కె. ఏసుకుమార్, విలియం బూత్, జిసి ఫిలమోన్, తిమోతి, ఏలియా, పరంజ్యోతి, బెంజమిన్, దేవదానం, జోసెఫ్, ఆశీర్వాదం, జాన్ పాల్గొన్నారు.



ఈస్టర్ డే వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవ సోదరులు

# మిస్టర్ రేవంత్‌రెడ్డి ఖబర్దార్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

- నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోను..
- నువ్వు సిఎం వా? నీ మాటలెంది..? నీ కథ ఏందీ?
- భే షరతుగా క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్సీ స్థానాన్ని ఎలా గెలుస్తావు
- ఓట్లు నోట్లు కోట్లు ఇదే కదా నువ్వు చేసేది..
- బిఆర్‌ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు..
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31 ప్రభాతవార్త:** మిస్టర్ రేవంత్‌రెడ్డి అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, రాజకీయంగా మాట్లాడితే మంచిది. లేకుంటే ఖబర్దార్ అంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి డికె అరుణ ఫైరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, సీఎం రేవంత్‌కు తన ప్రభుత్వంపై తనకే అభద్రతా భావం మొదలైందన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కైయింది. అదీ గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుడు ప్రచారం బయటపడిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే తనను రాజకీయంగా ఎదుర్కోలేక తనపై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ నన్ను కించపరిచేలా దొరసాని అని మాట్లాడినందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఏది బడితే అది మాట్లాడితే అరుణమ్మ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఈ జిల్లా ప్రజలు రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఇన్నిసార్లు గెలిపిస్తే ఆయన పాలమూరు కోసం ఏం చేశావో చెప్పాలన్నారు. రేవంత్‌రెడ్డి ఇప్పుడు సీఎం అయ్యావు కదా ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. జిల్లా నుంచి ముఖ్యమంత్రి అయ్యావని సంతోషపడుతుంటే నువ్ ఏం మాట్లాడుతున్నావ్? కొంచెమైనా తెలివి ఉండొద్దా? మీ ఇంట్లో ఆడోళ్లను ఇలానే దొరసాని అని మాట్లాడుతావా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుస్తాం అనుకుంటున్నావ్ కదా ఎలా గెలుస్తావ్ రేవంత్‌రెడ్డి ఓట్లు నోట్లు కోట్లు అంటున్నావ్ కదా ఓటుకు నోటు వ్యవహారం నీకు తెలిసినంతా ఎవరికి తెలియదు కదా అంటూ విమర్శించారు. ఎంపిగా ఉండి పాలమూరుకు ఏం చేశావో చెప్పాలన్నారు. పాలమూరులో హైవేలు మేము వేసినవే, రైల్వే లైన్‌లు వేసినవే మేము, ముద్రలోన్స్ ఇచ్చాము రేషన్‌బియ్యం ఇచ్చామని, మరి మీ ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి అయినా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలలో ఎన్ని అమలు చేశావో చెప్పు మహిళలకు 2500 ఇచ్చావా? రైతులకు రైతుబంధు ఇచ్చావా? రుణమాఫీ ఇచ్చావా? నిరుద్యోగులకు రూ. 4 వేల భృతి ఇచ్చావా? రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చావా? ఏ పథకం అమలు చేశారో ప్రజలకు వివరించాలన్నారు. అరుణమ్మ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉంటే జాతీయ హోదా తీసుకొస్తుందా? జాతీయ ఉపాధ్యక్షురాలి పదవికి క్యాబినెట్ అధికార పదవులకు తేడా తెలియదా? అంటూ ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉండటం దురదృష్టకరమని విమర్శించారు. పాలమూరు జాతీయ హోదా గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదని, ఆ చిత్తశుద్ధే ఉంటే విభజన చట్టంలో ఈ అంశాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పాలమూరుకు జాతీయ హోదా ఏమీ అంటున్నారు కదా అప్పటి డిపిఆర్ ఇప్పుడున్న డిపిఆర్ ఒకటేనా? ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మిస్టర్ రేవంత్ నీకు చిత్తశుద్ధి ఉంటే పాత పాలమూరు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్ అనుమతులు ఇప్పించు జాతీయ హోదాపై అప్పుడు మాట్లాడుతా అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగు, సాగునీటి కష్టాలు మొదలయ్యాయని, ప్రజా సమస్యలపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దేశంలో కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్‌కు ప్రధాని అభ్యర్థి లేరు మరి ఎవర్ని చూసి ఓట్లేయాలి. పాలమూరు ప్రజలు మరోసారి మోసపోవాలా? అని ప్రశ్నించారు. మాకు మా ప్రధానిగా మోదీ ఉన్నాడు. మరి మీకు ఎవరున్నారని, మహబూబ్‌నగర్‌లో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పెట్టారు కదా, అందులోవాళ్ళు చెప్పుకుంటున్న రాహుల్ ఫోటో, వాళ్ల పార్టీ అధ్యక్షుడి ఫోటో ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థికి పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు పెట్టుకోవడం కాదు. కొతనత పార్లమెంట్ కట్టిన సంగతి తెలుసుకోవాలని హితవు పలికారు. ఇలాంటి వ్యక్తి ఢిల్లీకి వారధా. ప్రజలే ఆలోచించి ఓటేయాలని కోరారు. దేశం కోసం మోదీ పాలమూరు కోసం అరుణమ్మను గెలిపించాలని ప్రజలు ఫిక్స్ అయ్యారని స్పష్టం చేశారు. సమావేశంలో పార్లమెంటరీ నియోజకవర్గం ఇంఛార్జి పవన్ కుమార్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, టైగర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

- రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్



హాజరైన అధికారులు ఎన్నికల సిబ్బంది



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31 ప్రభాతవార్త:** ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్‌ను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం చేపట్టాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ, కౌంటింగ్ రిహార్సల్స్‌కు ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2న ఉదయం 8 గం.లకు మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోఎన్నికల కౌంటింగ్‌ప్రారంభమవుతుందని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6.30 గం.ల కల్లా కౌంటింగ్ కేంద్రంలో రిపోర్టు చేయాలని అన్నారు. కౌంటింగ్ టేబుల్స్ వద్ద కేటాయింపు చేసిన కౌంటింగ్ సిబ్బంది ఉదయం 8 గం.లకు ఓట్ల లెక్కింపు కార్య క్రమాన్ని ప్రారంభించాల్సి ఉంటుందనిఅన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని టేబుల్స్ వద్దకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఉదయం 7.30గం.లకు స్ట్రాంగ్ రూమ్ తెరిచి బ్యాలెట్ బాక్సులు తీసుకు రావాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యతా క్రమం ప్రకారం ఓటర్లు ఓటు వేస్తారని, కాబట్టి కౌంటింగ్‌లో భాగంగా మొదట ప్రారంభ లెక్కింపు చేపడతామన్నారు. కౌంటింగ్ కోసం ఐదు టేబుల్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభం లెక్కింపులో మొత్తం 10 పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లను లెక్కిస్తారని అన్నారు. ప్రారంభ లెక్కింపు అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మొదటి ప్రాధాన్యత ప్రకారం ప్రతి అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కిస్తామని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనంతరం మొత్తం చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధరంగా గెలుపు కోసం కావాల్సిన కోటాను నిర్ధారిస్తామని అన్నారు. ఎవరైనా అభ్యర్థి కోటాకు సరిపడు ఓట్లను సాధించినట్లయితే అతనిని గెలుపొందినట్లుగా ప్రకటిస్తామని, ఏ అభ్యర్థికి కోటాకు కావలసిన ఓట్లు రానట్లయితే తదుపరి ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టి తదుపరి ప్రాధాన్యత క్రమం ఆధారంగా ఓట్ల లెక్కింపు జరుపుతామని అన్నారు. ఈ ప్రక్రియ ఏదేని అభ్యర్థి కోటాను సాధించేవరకు చేపడతామన్నారు. ఏ అభ్యర్థికి కోటా రానట్లయితే చివరికి మిగిలిన అభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ (నారాయణపేట), రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డిఆర్‌ఓ కెవివి రవికుమార్, ఆర్డీఓ నవీన్ (మహబూబ్‌నగర్) ఆర్‌డిఓవి మాధవరావు (షాద్‌నగర్), మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తైబజార్ రేపటి నుండి రద్దు

- తైబజార్ పేరున బలవంతపు వసూళ్లు చేస్తే చట్టరిత్యా చర్యలు
- రేవంత్‌రెడ్డిని చూపించి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతాం
- పేదల చెమట ద్వారా వచ్చే ఆదాయం మనకు అవసరం లేదు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31 ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వీధి వ్యాపారులకు ఇచ్చిన మాట ప్రకారం తైబజార్‌ను రద్దు చేస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల చెమట ద్వారా వచ్చే ఆదాయంతో, వారి రక్త మాంసాల ద్వారా వచ్చే ఆదాయం మనకు అవసరం లేదని, ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తామని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ రూపంలో అధిక నిధులు తెస్తామని, సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న షాపుల అద్దెను సామరస్యంగా వసూలు చేస్తామని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ హస్తగతం చేసుకున్న తరువాత, కౌన్సిల్ తీర్మాణం చేసి, తైబజార్ రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చూపి మహబూబ్‌నగర్‌లో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరతామని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం 75సంవత్సరాలుగా వేచి చూశామని, ఇప్పుడు ఆ అవకాశం మనకు లభించడం సంతోషంగా ఉందని, సిరిసిల్ల, గజ్వేల్ మాదిరిగా మహబూబ్‌నగర్ అభివృద్ధి చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద ్కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, సిజె బెనహర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 3 నుంచి 10వ తరగతి మూల్యాంకనం ప్రారంభం

**- కేంద్రంలో పటిష్ట ఏర్పాట్లు : డీఈఓ గోవిందరాజులు**



పరీక్ష పేపర్ల మూల్యాంకనంకు ఏర్పాటు చేసిన కేంద్రం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి31 ప్రభాతవార్త:** 10వ తరగతి విద్యార్థులు రాసిన పబ్లిక్ పరీక్షల పత్రాల మూల్యాంకనం బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు జిల్లా డీఈఓ గోవింద రాజులు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఏర్పాటు కార్యక్రమాలను, పేపర్ మూల్యాం కనంలో పాల్గొనే సిబ్బందులకు కేటాయించిన వసతులు, నిబంధనలు తది తర వివరాలను డీఈఓ వెల్లడించారు. 10వ తరగతి పరీక్షల ఫలితాల విడుదలకువిద్యాశాఖ పకడ్బందిగా చర్యలుచేపట్టిందని, విద్యార్థుల సమాధాన పత్రాల మూల్యాంకనాన్ని ఏప్రిల్ 03 నుంచి ప్రారంభిస్తున్నామని, పేపర్ మూల్యాంకనంను లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసనట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు సుమారు 1,53,753 పేపర్లు మూల్యాంకనానికి రానున్నాయని, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి 765 మంది సిబ్బందిని నియమించారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు క్యాంప్ ఆఫీసర్‌గా, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారిరాజశేఖర్‌రావు, నోడల్ అధికారి కుర్మయ్య, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లుగా వ్యవహరించనున్నారు. మరో 7 మంది అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్లుగా ఉంటారన్నారు.

**ముగ్గురు ఏఈలకు ఒక సీఈ... స్పెషల్ అసిస్టెంట్**

విద్యార్థుల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయడానికి ముగ్గురు చొప్పున అసిస్టెంట్ ఎగ్జామినర్లను (ఏఈ) ఒక బృందంగా ఏర్పాటు చేస్తున్నామని, ముగ్గురు ఏఈలకు ఒక చీఫ్ ఎగ్జామినర్ (సీఈ)తో పాటు స్పెషల్ అసిస్టెంట్‌గా ఉంటారు. ఒక్కొక్క ఏఈ రోజుకు 40 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేస్తారని, సీఈలు క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. అదే విధంగా జవాబు పత్రాల్లో ఏఈలు వేసిన మార్కులను కూడి టోటల్ మార్కులను వేసే విధంగా స్పెషల్ అసిస్టెంట్లు విధులు చేపట్టనున్నారు. ఒక బృందం రోజుకు 120 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి మార్కులు సరిగ్గా ఉన్నాయా లేవా వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు.

**765 మంది టీచర్ల నియామకం...**

రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి జిల్లాకు వచ్చిన 1,53,753 పేపర్లలో స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో లాంగ్వేజ్ పేపర్లు, సబ్జెక్టుల పేపర్లు మూల్యాంకనం చేయనున్నారు. దీని కోసం609 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో చీఫ్ ఎగ్జామినర్లుగా 100 మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా 609 మంది, స్పెషల్ అసిస్టెంట్లుగా 142, క్యాంప్ స్టాఫ్‌గా 14, మొత్తం 765 మంది విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 10వ తరగతి మూల్యాంకనంలో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేశామని, మూల్యాంకనం పూర్తయ్యే వరకు ఇతరులు రాకుండా ఆంక్షలు విధిస్తున్నామన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకన కేంద్రంలోఉంటారని, వారికి అవసరమైనవసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం



మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**చిన్నచింతకుంట, మార్చి31 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాలను క్షమించడానికి భూమిపై మళ్లీ అవతరించారని జిల్లా పరిషత్ ఛైర్మన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఎంబి సీయోను చర్చిలో ఏర్పాటు చేసిన వేడుకలకు వారు పాల్గొని మాట్లాడారు లోక కళ్యాణం కోసం ప్రభువు ఏసు మళ్లీ వచ్చిన రోజే ఈస్టర్ పర్వదినం అన్నారు. ప్రేమ సహన శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని ఆయన ప్రేమ స్వరూపుడని పేర్కొన్నారు. రూపాలు వేరైనా అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని ఒకటిపట్ల ఒకరు ప్రేమతో దయాగుణంతో వ్యవహరించాలన్నారు. ఎంబి సీయోను సంఘంలో క్రైస్తవులకు సంఘం చిన్నదిగా ఉన్నందుకు వివాహాలు ఏవైనా కార్యక్రమాలు చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుందని ఒక స్థలం మాకు ఇప్పించాలని సంఘ సెక్రెటరీ జి. యోన ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డికి విన్నవించుకోవడం జరిగింది. అందుకు ఎమ్మెల్యే స్పందించి మీరందరు నా కోసం ప్రార్ధనలు చేసి నన్ను ఆశీర్వదించినందుకు మీ కందరికి నేను రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. ఇందిరమ్మ అంటేనే క్రైస్తవులు ఆరాధిస్తారని దేశంలో కూడా ఇందిరమ్మ రాజ్యం రావాలంటేపాలమూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. చర్చి విషయంలో కొన్ని విషయాలు నా దృష్టికి వచ్చాయి. మీరు స్థలం అడిగారు స్థానిక సంస్థ ఎన్నికల అయిన వెంటనే స్థలం మీకు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఈస్టర్ పండుగను క్రైస్తవ సోదరులు సుఖసంతోషాలతోజరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఉషారాణి ప్రేమ్‌కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులుమహమూద్ అప్పంపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ప్రశాంత్, సంఘ పాస్టర్ రెవ॥ గిద్యోన్, ఛైర్మన్ మోష, వైస్ ఛైర్మన్ ప్రకాశం, సెక్రెటరీ జి. యోన, సుదర్శన్, ఆనంద్, ఫిలోగ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శేఖర్, ప్రతాప్, యాకోబ్, రాజు, మలగార్, ఎంబిసి యూత్ పాల్గొన్నారు.



ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డి

## విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

- భారీగా బెల్లం పానకం, నాటుసారా, పట్టిక పట్టివేత, ఇద్దరు అరెస్టు
- జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారిణి గాయత్రీదేవి



బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ఉప్పునుంతల,మార్చి 31 ప్రభాతవార్త:** మండలంలోని దేవదారికుంట తండా, గుట్టమీది తండా (కట్లబండ)లో ఎక్సైజ్ డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారిణి గాయత్రిదేవి వివరించారు. 1200 లీటర్ల బెల్లం పానకం 24 లీటర్ల నాటుసారా, 20 కేజీల పట్టిక స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అధికారిణి తెలిపారు. బెల్లం పానకం పారబోయగా నాటు సారా బట్టీలను ధ్వంసం చేసినట్లు వివరించారు. నాటుసారాను ఇతర ప్రాంతాలకు వ్యవసాయ పొలాల్లో పెట్టుకొని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న స్థావరాలపై దాడులు నిర్వహించి ఇద్దరు మహిళలను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఇఎస్ వివరించారు. ఈ దాడుల్లో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారిణి గాయత్రిదేవితో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ బాలకృష్ణారెడ్డి, తెల్కపల్లి ఎక్సైజ్ సిఐ రమణయ్య, డిటిఎఫ్ సిఐ కళ్యాణ్, కల్వకుర్తి సిఐ వెంకట్‌రెడ్డి, ఎస్సైలు అరుణ, సృజన్ ఎక్సైజ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## ఉద్యోగాలపై చర్చకు కాంగ్రెస్ సిద్ధమా?

**పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగర్**



సమావేశంలో మాట్లాడుతున్న రామలింగం

**మక్తల్,మార్చి 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అబద్ధ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ఎక్కడికి పోయిందని ఆదివారం మరికల్‌లోనిరుద్యోగ యువతను కలిసిన రామలింగం అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిన ఇప్పటివరకు ఎలాంటి జాబ్ నోటిఫికేషన్లు ఆ ప్రభుత్వం స్వయంగా వెల్లడించిన పాపాన పోలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారావిద్యార్థులకు 30 వేల ఉద్యోగాలు రావడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలకు మేము వచ్చిన 100 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చినామని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందనిరామలింగం అన్నారు.స్వయంగా ఇప్పటివరకు ఏ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకపోవడం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేడు జాబ్ క్యాలెండర్ మర్చిపోయిన ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన ఎద్దేవా చేశారు. ఉమ్మడి పాలమూరు పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న రెండు జాతీయ పార్టీల నాయకులు వలస వచ్చిన వారేనని ఆయన అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఇప్పటివరకు నిరుద్యోగులకు ఏమి చేయలేదని రామలింగం వాపోయారు. యువత మీరంతా ఆలోచించే సమయమని అన్నారు. కార్యక్రమంలో యువకులు వెంకట్‌రెడ్డి, నరేష్, రాజేష్, కిరణ్‌కుమార్, నర్సింహ ఉన్నారు.

## ఉచిత ఆన్‌లైన్ సేవలు

**చిన్నంబావి,మార్చి31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందించబడునని ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో తన ఫౌండేషన్ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2014 నుండి గత 10 సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు వందల మంది విద్యార్థులను వివిధ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ అవకాశాన్ని కల్పించి విద్యావ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. ప్రస్తుత పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సైతం ఫలితాల అనంతరం వారు వివిధ కోర్సులకు దరఖాస్తు చేసుకునే సదుపాయాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైత్రి కమ్యూనికేషన్ మీసేవ కేంద్రంలో ఉచితంగా ఆన్‌లైన్ సేవలు అందజేస్తామని ఇట్టి అవకాశాన్ని మండల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని పూర్తి వివరాలకు9849928522,9441691345 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని పెరుమాళ్ల శ్రీనివాస్ తెలిపారు.

## బిసి సమాజ్ ఆధ్వర్యంలో పరమేశ్‌కు సన్మానం



పరమేశ్‌ను సన్మానిస్తున్న బిసి సమాజ్ నాయకులు, వాకర్స్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి31 ప్రభాతవార్త:** పదవి విరమణ పొందుతున్న ఎపిజివిబి చీఫ్ మేనేజర్ బి. పరమేష్‌కు ఎంవిఎస్ కాలేజ్ వాకర్స్ వెంకట్రాములు, మాజీ ఎంపిటిసి దేవరకద్ర, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్‌సాగర్, ఎంవిఎస్ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న పరమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు గ్రౌండ్‌కు వెళ్లవలసిందేనని, తనునిత్యం గ్రౌండ్‌కు వెళ్లిన కారణంగానే ఇంత ఉత్సాహంగా ఉండటానికి కారణమన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రాములు మాట్లాడుతూ పరమేష్ తనవృత్తినే పరమావధిగా భావించి, కష్టమర్లకు సేవలందించి ఈ రోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మురళీకృష్ణ టీచర్, చెన్నయ్య టీచర్, వెంకట్రాములు, నారాయణ, రామచంద్రయ్య, బిసి సమాజ్ సభ్యులు రఘు, విశ్వనాథ్, సాయి, నరసింహ, ఉమాపతి, వెంకటయ్య, ప్రదీప్, వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాకర్స్ పాల్గొన్నారు.

## దేవరకద్రలో అఖండభజన

**దేవరకద్ర,మార్చి 31 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక కుర్వవాడలోనున్న శ్రీ చిన్నఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి అఖండభజన కార్యక్రమాన్ని నిర్వహించారు.మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం జరిగినప్పటినుండి దేవరకద్రలో ఇక ప్రతి శనివారం రాత్రి శ్రీ చిన్నఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఈ అఖండ భజన కార్యక్రమాన్ని దేవస్థానం వద్ద నిర్వహించాలని కుర్వ పెద్దలు నిర్ణయించారు.అందులో భాగంగానే ఈ అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అఖండ భజన కార్యక్రమంలో స్థానిక కరువ పెద్దలు గౌని రామాంజనేయులు,కుమ్మరి అంజనేయులు పులివీరేష్, అరుణ్ కుమార్,నాగరాజ్,సప్పటి చంద్రప్ప,నట్టలి కృష్ణయ్య,శాలి అంజి,కుమ్మరి నరసింహ్ములు, సతీష్,ఆశన్న,హోటల్ నరసింహ్ములు,రాధాకృష్ణ,లట్టు రాములు, అభిరామ్,ఆశన్న,బుడ్డ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అతుకుల రోడ్డు సంగతి ఇంతేనా..!



ఉప్పునుంతల, వంగూరు మండలాల అతుకులు లింక్ బిటిరోడ్డు

**ఉప్పునుంతల, మార్చి 31 ప్రభాతవార్త:** ఓ సర్పంచ్ గ్రామమే, ప్రజాప్రతినిధుల గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ఎలా ఉన్నా పట్టించుకునే వారు లేకపోయినప్పటికి, ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన ప్రతి గడ్డకు వెళ్లే ప్రధాన రహదారి అతుకుల రోడ్డువేసి నెలలు గడుస్తున్నా దాన్ని సరిచేయకుండా వదిలేసిన సంఘటన ఉప్పునుంతల, వంగూరు మండలాల లింకు బిటిరోడ్డు దుస్థితి ఇలా ఉంది. సదరు కాంట్రాక్టర్ మొక్కుబడిగా వీధిరోడ్డు సాధారణ ఎన్నికల ముందు వేసి చేతులు దులుపుకున్నారు. సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని రెండు మండలాలకు చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇంత నిర్లక్ష్యంగా పనులు చేసి వదిలేసిన సంబంధిత ఆర్అండ్ శాఖ అధికారులు ఎందుకు చొరవ తీసుకోవడం లేదని పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అచ్చంపేట నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామానికి వెళ్లాలంటే ఇదే మార్గం గుండా వెళ్లాల్సి ఉంది. అచ్చంపేట నుంచి వయా డిండి మీదగా కొండారెడిడపల్లి చేరుకోవాలంటే దూరము ఎక్కువ అవుతుందని భావించిన వాహన చోదకులు అచ్చంపేట నుంచి ఉప్పునుంతల, గట్టుకాడిపల్లి, కంసానిపల్లి, వంగూరు మండలం చింతపల్లి మీదుగా వెళ్తే దూరం తగ్గుతుందని భావించిన వాహనచోదకులు ఈ మార్గంగుండా వెళ్తుంటే ఈ అతుకుల రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. సదరు కాంట్రక్టర్ మొక్కుబడిగా పనులు పూర్తి చేసుకుని చేతులు దులుపుకున్న జిల్లా ఆర్అండ్‌బి శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రెండు మండలాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డుపై ప్రతి ఒక్కరూ దుమ్మెత్తి పోస్తున్నా ఎవరికి చీమకుట్టినట్లు కూడా లేదని చెప్పవచ్చు. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని అతుకుల బిటి రోడ్డును సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని వంగూరు ఉప్పునుంతల మండల ప్రజలు కోరుతున్నారు. సదరు కాంట్రాక్టు అతుకుల రోడ్డును సరిచేయకపోతే బ్లాక్ లిస్టులో పెట్టించాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

## సాయిజ్యోతి పాఠశాల 20వ వార్షికోత్సవం




అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**మక్తల్,మార్చి 31 ప్రభాతవార్త :** స్థానిక మక్తల్ పట్టణంలోని సాయిజ్యోతి పాఠశాల 20వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మక్తల్ ప్రాంత విద్యార్థులు పట్టణ, ప్రాంత విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోరని, అన్ని రంగాల్లో గట్టి పోటీ ఇచ్చే నైపుణ్యాలు మక్తల్ ప్రాంత విద్యార్థుల సొంతమని, కావాల్సిందల్లా కష్టపడి చదివ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రిటైర్డ్ లెక్చరర్ సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుదర్శన్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత సరస్వతీ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత ప్రతిభ చాటిన పాఠశాల విద్యార్థులు, ఉచిత మెడికల్ సీటు సాధించిన పూర్వ విద్యార్థి, ఉద్యోగాలు సాధించిన వారికి శాలువా కప్పి, జ్ఞాపికతో సత్కరించారు. ఆ తర్వాత ముఖ్య అతిథి సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చే విధంగా ప్రవర్తించాలని సూచించారు. మంచి స్నేహితులను తయారు చేసుకోవాలని, కష్టపడి చదివితేనే ఉన్నతంగా స్థిరపడతారని అన్నారు. ఆ తర్వాత పాఠశాల కరస్పాం డెంట్ వెంకటయ్య, ఛైర్మన్ చిట్యాల నర్సింలు, డైరెక్టర్లు గోపాల్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి ముఖ్య అతిథి సుదర్శన్‌గౌడ్‌తో పాటు ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య ఆచారి, బ్రహ్మానందం, మధు,పవన్, ఓం శాంతి సంతోషిలను శాలువా కప్పి సత్కరించారు. ఆ తర్వాత డ్యాన్స్ మాస్టర్ గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ప్రారంభంలో వినాయకుడి సాంగ్, రామాయణ నాటక ప్రదర్శన, అమ్మవారి పాటతో పాటు చిన్నారులు ప్రదర్శించిన డాన్సులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆనంద్, మోనానాయక్, శివ, ఇంతియాజ్, మంజుల, జ్ఞానేశ్వరి, మహేశ్వరి, సుజాత, రవళి, రమాదేవి, శైలజ, సంగీత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యాప్తికి కృషిచేస్తున్న ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం



భారత్ విద్యా ఉద్యమ వ్యవస్థాపకులు వెంకటేష్‌ను సన్మానిస్తున్న ఎస్ఎస్‌డి నాయకులు

**ఉప్పునుంతల,మార్చి 31 ప్రభాతవార్త:** విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న భారత్ విద్యా ఉద్యమం వ్యవస్థాపకులు టీచర్ గాజుల వెంకటేష్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. అచ్చంపేట పట్టణంలో సమతా సైనిక్‌దళ్ (ఎస్ఎస్‌డి) శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో సమానత్వం, సామాజిక న్యాయం, ప్రబుద్ధ భారత్‌కోసం, మూఢనమ్మకాల నిర్మూలనకు, వ్యసనాల నిర్మూలనకు సమతా సైనిక్‌దళ్ కృషి చేస్తుందని (ఎస్ఎస్‌ఎస్‌డి) రాష్ట్ర శిక్షణా అధికారి బాల్‌నారాణ అన్నారు. దీనికోసం సమతా సైనికులు సిద్ధం కావాలని సూచి ంచారు. అనంతరం విద్యా వ్యాప్తికి వివిధ కార్యక్రమాలు కరోనా సమయంలో విద్యకు దూరమైన పేద విద్యార్థులకు ఉచిత బేసిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం ఆన్‌లైన్ తరగతులు, ఉచిత గురుకుల ఆన్‌లైన్ తరగతులు, ఉపాధ్యాయులకు డిజిటల్ బోధనపై శిక్షణ, భారత్ విద్యా ఉద్యమం ఆధ్వర్యంలో విద్యా ర్థులకు ప్రేరణ తరగతులు, యూట్యూబ్ ద్వారా ఉద్యోగులకు నిరుద్యోగులకు విద్యా, ఉద్యోగ సమాచారం అందించడం జరుగుతుంది. పే బ్యాక్ టుది సొసైటీలో భాగంగా విశేష కృషి చేస్తున్న కల్ముల ఆంజనేయులు, ఎఐ నార్మొళ్ల రవిందర్‌లను సైనికులు సన్మానించారు. ఎస్ఎస్ఎస్‌డి నాయకులు స్వామ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సోదరులను గుండెల్లో పెట్టి చూసుకుంటాం..

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



జెరిపేటి జైపాల్‌ను సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,డాక్టర్ మల్లు రవి

**వనపర్తి ప్రతినిధి మార్చి 31 ప్రభాతవార్త:** తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన జెరిపేటి జైపాల్ సన్మాన వేడుకలో ఎమ్మెల్యే,నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర జాతి కులస్తులందరినీ గుండెల్లో పెట్టి చూసుకుంటామని ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు.వడ్డెర కులస్తుల కులవృత్తికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని,వడ్డెరలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తగు చర్యలు చేపడతామని వారు పేర్కొన్నారు మల్లు రవి మాట్లాడుతూ వడ్డె కులస్తులకు అధికారం వచ్చిన వేంటనే వారి సమస్యలన్నీ పరిష్కారిస్తా అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలమల్లు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజ్, బాలరాజ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్లవిజయ్ చందర్,కౌన్సిలర్స్ బ్రహ్మం,సుమిత్ర యాదగిరి,చీర్ల సత్యం, లక్ష్మి రవి యాదవ్,విభూతి నారాయణ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, ఓబీసీపట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ,ఆదిత్య శశాంక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదిరుతుల పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని సమస్యలన్నింటిని పరిష్కరిస్తా

- బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మహ్మదాబాద్,మార్చి 31 ప్రభాతవార్త:** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థులలో ప్రత్యర్థులు అందరికన్నా ముందుగానే ప్రచారం చేపట్టిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో ప్రజలతో మమేకమవుతున్నారు. యాత్రలో భాగంగా ఆదివారం ఆయన పరిగి నియోజకవర్గంలోని మహ్మదాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. మహ్మదాబాద్, కొల్లంపల్లి, కాచిన్‌పల్లి, మొకర్లబాద్, చౌదర్‌పల్లి, బోరింగ్ తండా గ్రామాల్లో యాత్ర నిర్వహించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్థానికులతో ముచ్చటించారు. తాను లోక్‌సభ సభ్యుడిగా చేసిన అభివృద్ధిని గ్రామస్తులకు గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి తనను గెలిపించడంద్వారా నియోజకవర్గంలోనిసమస్యలన్నింటిని పరిష్కరిస్తానని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు.దేశం మొత్తం నరెంద్రమోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటుందని ఆయన వివరించారు. బిజెపి పాలనలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వారికి వివరించారు.ఆశీర్వాద యాత్రలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని పలువురు బిజెపిముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి

**-టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్**



మొక్కలు నాటుతున్న టీఎస్ఎస్ఓ సభ్యులు

**దేవరకద్ర,మార్చి31 ప్రభాతవార్త:** ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ అన్నారు.మన్యంకొండ సమీపంలో వారిహి కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ వారిహి ఫార్మా వెలెన్సీ అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి లక్ష్మీనివాస్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడ తీసుకోవాలన్నారు.చెట్లు లేకుంటే మానవ మనుగడ కష్టమవుతుందన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ నాటడానికి ప్రయత్నించాలన్నారు.చెట్లుపెంచడం వల్ల వాతావరణం కాలుష్యకాందు ఉంటుందన్నారు. కాలుష్యం వల్ల మానవ జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.కాలుష్యాని తరిమి కొట్లాలంటే ప్రతి ఇట్లో విధిగా మొక్కలు నాటాలన్నారు.ప్రజలు,యువత సామాజిక స్పృను అలవర్చుకోవాలన్నారు.అభివృద్ధిలోభాగస్వామ్యం కావాలన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు టీఎస్ఎస్ఓ సభ్యులను లాల్‌కోట కెంగూరి అంజన్నయాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్స్ జయలక్ష్మీ,రమణ,అచల, సత్యనారాయణరెడ్డి, భోజిరెడ్డి,మనోజ్‌కుమార్,టీఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకుడు సుదర్శన్, లాలకోట కెంగూరి అంజన్నయాదవ్,రాము,రమేష్,దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ దశరథ,మల్లేష్, అశోక్‌కుమార్, కరెంట్ రాజు,మైబు,శివకుమార్,టీఎస్ఎస్ఓ మహబూబ్‌నగర్ జిల్లా కమిటి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవ సోదరులు

**కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త:** ఈస్టర్ వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తిలోని వార్కంటీన్ మెమోరియల్ ఎంబీ చర్చిలో ఆదివారం తెల్లవారు జామున 5 గంటల నుంచి ఈస్టర్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గుడ్ ఫ్రైడే రోజు సిలువపై అసువులు బాసిన ఏసు ప్రభువు మూడో రోజున సమాధి నుంచి భక్తులకు దర్శనమిస్తారు, కాళ్లు, చేతులకు కొట్టిన మేకులు గాయలను చూసి గుర్తెరిగి యేసయ్య లేచి వచ్చాడని ఆనందోత్సవాలతో ఉప్పొంగి పోయారని, దీనితో క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను నిర్వహించు కుంటున్నారని ఫాస్టర్ రెవరెండ్ బేబీ రాజు అన్నారు. మరణాన్ని జయించి సజీవుడైన దేవుడు యుగ యుగాలకు సజీవుడై ఉండే యేసయ్య అని అధ్యాత్మిక గీతాలను ఆలపించారు. వేడుకల్లో చర్చి కమిటీ చైర్మన్ జోహర్న, వైస్ చైర్మన్ స్టీవెన్‌సన్,సెక్రటరీ రామస్వామి,జాయింట్ సెక్రటరీ జగదీష్, ఇజ్రాయిల్ కృష్ణమూర్తి, ఇంజమూరి రాజు, సురేష్‌బాబు, నేరటి ప్రభాకర్, బొల్లె రాజు, యూత్ నేరటి రవి, నందు, జ్యోతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మల్లన్న దేవుడి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న భక్త బృందం సభ్యులు

**కల్వకుర్తిరూరల్, మార్చి 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఈ నెల 3న మల్లన్న దేవుడి కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని భక్త బృందం సభ్యులు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మలన్న దేవుడి భక్త బృందం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించి కళ్యాణోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, భక్త బృందం సభ్యులు తదితరులు ఉన్నారు.

## రూ.5లక్షల ఎల్ఓసి కాపీ అందజేత




**అలంపూర్ మార్చి31 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని జల్లాపురం గ్రామానికి చెందిన జయమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.మెరుగ్గా వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకున్నారు.ఆమె ఆపరేషన్ కొరకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల రూపాయలు ఎల్ఓసి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే విజేయుడు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కరుణసింహారెడ్డి,మహేశ్వర్ రెడ్డి,మద్దిలేటి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 45వ రోజు కొనసాగుతున్న దీక్ష



**రేవల్లి మార్చి31 ప్రభాతవార్త :** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకులు గ్రామం శ్రీ ఎదుల వీరాంజనేయ ప్రాజుక్టులో బండరావిపాకుల,కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది,కొందరికి పునరావసం డబ్బులు రాలేదు.ముగ్గరికి సంవత్సరాలు గడుస్తున్న పరిహారం అందలేదు.45 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితుల దీక్ష 45 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు.దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు.అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించిన మని అన్నారు. నెలలు గడుస్తున్నా మాకు పునరావసం డబ్బులు,కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు.అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు.ఒకటోకెన్ నెంబర్ ఇచ్చారు.కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాలోజమచేయలేదని అన్నారు.అధికారులుఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నాడు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జడ్పిచైర్మన్



జడ్పి చైర్మన్ సరితకు స్వాగతం పలుకుతున్న ముస్లిం మహిళలు

**గద్వాల ప్రతినిధి మార్చి 31 ప్రభాతవార్త:** ధరూర్ మండలంలోని ఉప్పేరు గ్రామం మహమ్మద్ పటేల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ ప్రజలకు మేలు జరుగుతుందని,గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పేరు మొహమ్మద్ పటేల్,ఆనంద్ గౌడ్,మోతీలాల్,ఏం మల్లారెడ్డి,రంజిత్ గౌడ్,కలీంభాయ్,యూసఫ్ భాయ్,టీస్ ట్రైలర్,గుడ్డెం దొడ్డి నర్సింహ, బి.కరెప్పా తదితరులు ఉన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**మాగనూరు, మార్చి 31 ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి ఇందూ జ్ఞాన ప్రదాత, త్రిమత ఏకైక గురువు ఏప్రిల్ 5వ తేదీన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నారాయణపేట జిల్లా, మాగనూరు మండలం టౌన్‌లో త్రైతసిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదికకు చెందిన మక్తల్ కమిటి సభ్యుల ఆధ్వర్యం లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, త్రైత సిద్ధాంత అనుబంధ గ్రంథాలను ప్రచారం చేయడం జరిగింది. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఎంతో గొప్పవ్యక్తి, గొప్ప తత్వవేత్త, ఆధ్యాత్మికంలో చక్రవర్తి అని ఆయన గ్రంథాలను చదివిన వారు ఇట్టే చెప్పగలరు. దేశంలో ఇంత వరకు అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత అను సిద్ధాంతాలు హిందూ మతంలో ఉన్నవి. వీటి సంపూర్ణత కొరకు గురువు త్రైత సిద్ధాంతంను ప్రతిపాదించి అనంతపురం జిల్లా తాడిపత్రిలో ప్రబోధాశ్రమంను నెలకొల్పారు. మన దేశమునకే కాకుండా విశ్వమునకే ప్రకాశించే వజ్రకిరీటంలోని మణివలె శిఖరాగ్రంలో ఆయన నిలిచి ఉన్నారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తియోగ అధ్యాయంలోని 16,17 శ్లోక ఆధారంగా జీవాత్మ, ఆత్మ, పరమా త్మలనే 3 ఆత్మల విధానంలో వివరం తో చాలా గొప్పగా త్రైత సిద్ధాంత భగ వద్గీత వివరం వ్రాశారు. చదివి అందరు ధన్యులు కావాలని కోరారు. కార్య క్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక మక్తల్ కమిటి అధ్యక్షుడు సభ్యులు ఈశ్వరయ్య, కృష్ణయ్య, తిరుపతయ్య, ఉటుకూరు గోపాల్, రమేష్, సుధాకర్, ఎడివెల్లి బాల నరసింహులు తదితర సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎంబీ చర్చీలో ఈస్టర్ వేడుకలు



ఈస్టర్ వేడుకల్లో మాట్లాడుతున్న మల్లురవి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు సిలువ వేయబడ్డ తర్వాత 3వ రోజు మృత్యుంజయుడుగా లేచిన సందర్భంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఫాస్టర్ వీఎస్. భాస్కర్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఎంబీ చర్చి సమీపంలోని గుట్టమీద ప్రత్యేక ప్రార్థనలను క్రైస్తవ సోదరులు నిర్వహించారు. ఈస్టర్ వేడుకలకు మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవి, ముఖ్య ప్రసంగికులు హైదరాబాద్ నుంచి డాక్టర్ రెవరెండ్ డీఎన్. పురుషోత్తంలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ ఎంబీ చర్చితో ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉందని, ఈ చర్చి స్వాతంత్రం రాక ముందు నిర్మాణం చేపట్టారని, ఈ చర్చి ద్వారా ఎంతో మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ఎంతో మంది పేదల ఆకలి, దప్పికలు తీరే విధంగా ఇక్కడి నుంచి ఏర్పాట్లు చేశారన్నారు. అందుకే నాగర్‌కర్నూల్ ఎంబీ చర్చి అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని, గౌరవమన్నారు. దూర ప్రాంతాల్లో నివసిస్తున్న నాగర్‌కర్నూల్ సంఘస్తులు, పెద్దలందరు ఈస్టర్ వేడుకల సందర్భంగా ఆరాధనకు హాజరు కావడం చాలా సంతోషకరంగా ఉందని డాక్టర్ రెవరెండ్ డీఎన్ తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈస్టర్ వేడుకల్లో దాదాపు 300 మంది క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**ఖిల్లాఘణపురం మార్చి31 ప్రభాతవార్త:** ఘణపురం మండలం పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి తో పాటు మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆదివారం వనపర్తిలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ముల్గర శేషయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహులు గ్రామానికి చెందిన యాదయ్య సాయిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ వెంకటయ్య వెంకటేశ్వరరావు మానాజీపేట మాజీసర్పంచ్‌సతీష్‌శ్యామ్‌సుందర్ రెడ్డిపాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి ప్రచారంలో కార్యకర్తల అసంతృప్తి

**మహ్మదాబాద్, మార్చి 31 ప్రభాతవార్త:** ఉమ్మడి గండీడ్ మండలంలో బిజెపి కార్యకర్తలకు ఎలాంటి సమాచారం లేకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని వెంకట్‌రెడ్డిపల్లి, కొలింపల్లి, మంగంపేట తదితర గ్రామాల్లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీంతో మండలంలోని బిజెపి కీలక కార్యకర్తలతో పాటు కార్యదర్శులకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ప్రచారంలో బిజెపి కార్యకర్తలు కరువయ్యారు. ప్రచారంలో కేవలం జిల్లా, రాష్ట్రస్థాయి మాత్రమే పాల్గొనడంతో ప్రచారం అసంపూర్తిగా ముగిసింది. తమకు ఎలాంటి సమాచారం లేకుండా ఎంపి అభ్యర్థి కొండే విశ్వేశ్వర్‌రెడ్డి మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం బాధాకర విషయమని పలువురు కార్యకర్తలు తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మండలంలో అధ్యక్షుని ఎన్నికపై కొన్ని రోజులుగా రసాభస జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ నుండి కొంతమంది నాయకులు తమకు బిజెపి మండల అధ్యక్ష పదవి ఇస్తే పార్టీలో చేరేందుకు సుముఖం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఎన్నో రోజులుగా పని చేస్తున్న కార్యకర్తలను కాదని అప్పుడే వచ్చిన నాయకులకు పదవులు ఇస్తామని ఆశ చూపడంతో మండలంలోని బిజెపి కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. బిజెపి పార్టీ పట్టు సాధించాలంటే చిన్న స్థాయి కార్యకర్తల నుండి అందర్ని సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తేనే బిజెపిపార్టీ పటిష్టమవుతుందని కార్యకర్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## కంపు కొడుతున్న ఎస్‌బిఐ ఏటిఎం!

**గద్వాల ప్రతినిధి మార్చి31 ప్రభాతవార్త:** జోగులాంబ జిల్లా కేంద్రంలోని రెండవ రైల్వే గేటు సమీపంలోని సెయింట్ జాన్స్ పాఠశాల ఎదురుగా ఉన్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏటిఎం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కుక్కలు, పిల్లులు ఇతర జంతువులు నివాసంగా మారి అవి మూత్రాలు చేయండంతో కంపు వాసన కొడుతుందని ఆ ఏటిఎంకు వెళ్లి ఖాతా దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్‌బిఐ ఏటిఎంలో కుక్కల నివాసంతో మలమూత్రాలు పోయడంతో కంపుతో ఇబ్బందులు పడుతున్నామని ఖాతా దారులు అంటున్నారు. బ్యాంక్ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ఖాతాదారులు కోరుతున్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**చిన్నచింతకుంట, మార్చి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో ఈస్టర్ పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు శిలువపై మృతి చెంది మూడవరోజు మృత్యుంజయుడై తిరిగి ఏసు లేచినందుకు తెల్లవారుజామున క్రైస్తవులు, యువకులు, చిన్నారులు అందరు కలిసి గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి ఊరేగింపు నిర్వహించారు. క్రైస్తవ గీతములు ఆలపించారు. ఒకచెట్టు వాగులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎంబి సియోను చర్చిలో ఏర్పాటు చేసిన ఈస్టర్ పండగ వేడుకలకు సంఘ పాస్టర్ రెవ. ఎస్. గిద్యోను అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య సందేశకులు పాస్టర్ రెవ. సామెల్ హైదరాబాద్ పాల్గొని ప్రసంగించారు. పునరుద్ధానము అనేది ప్రభువైన ఏసుక్రీస్తు మాత్రమే ఇప్పటికి ఆయనను పాతిపెట్టిన సమాధి ఖాలీగా ఉన్నదని ఈ లోకంలో మానవులకు సహజంగా జన్మదినము మరణ దినం ఉంటుందని రాజులకు రాజైన ఏసుక్రీస్తుకు సమాధి నుండి తిరిగి లేచాడని లేఖనములు రుజువు చేస్తున్నాయని ఆయన తెలిపారు. మన పాపముల నిమిత్తం బలిదానం చేసిన ఏసుక్రీస్తు బోధనలను మనం అనుసరించాలి ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆయన సూచించారు. క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ ఛైర్మన్ జి. మోష, వైస్ ఛైర్మన్ సి. ప్రకాశం, సెక్రెటరీ జి. యోన, సుదర్శన్, ఆనంద్, ఫిలోగ్, యూత్ అధ్యక్షులు సి. సాల్‌రాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శేఖర్, ప్రతాప్, యాకోబ్, రాజు, మలాగర్, ఎంబిసి యూత్ పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతా..

◆ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి మార్చి 31 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు నుండి నన్ను గెలిపిస్తే పార్లమెంటు లో ప్రశ్నించే గొంతుక అవుతానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పదేళ్ల అభివృద్ధికి ఓటేద్దామా వందరోజు అబద్దానికి ఓటేద్దామా? అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. వారంటీ గారెంటీ లేని ఆరు గ్యారెంటీ పథకాలని ఏద్దేవా చేశారు. రైతుల కోసం అహర్నిశలు శ్రమించినా నాయకుడు కేసీఆర్ అయితే ఢిల్లీ నాయకులతో శభాష్ అనిపించుకోవడం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందగా, కాంగ్రెస్ సర్కారు వంద రోజులకే కరువు కాటకాలకు నిలయంగా మళ్లీ తెలంగాణ మారిందన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిని గెలిపిద్దాం ఢిల్లీలో తెలంగాణ వాణిగా వినిపిద్దాం అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిని గెలిపిద్దాం. కేసీఆర్‌కి కానుకగా ఇద్దాం అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిదిగా గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అభిలాష్‌రావు హజరయ్యారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు అనేకమైన సంక్షేమ పథకాలను అందించడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని వట్టి మాయమాటలు చెప్పి ప్రజలకు మోసం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేతల కేసీఆర్ ఎన్నో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి మేలు జరిగిందన్నారు. గద్వాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. 40 ఏళ్లలో సాధ్యం కానీ అభివృద్ధి కార్యక్రమాలను పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో గద్వాల ప్రాంత అభివృద్ధి కోసం మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ గద్వాలలో కొత్తబస్టాండు, ఇంటిగ్రేట్ మార్కెట్ ఇలా అనేకమైన సంక్షేమ పథకాలు అదే విధంగా రాష్ట్రంలో ఎక్కడైనా విధంగా నిరుద్యోగ యువత కోసం కేసిఆర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా విద్యను అందించారు. అదే విధంగా పేద ప్రజలు వివిధ గ్రామాల నుండి గద్వాలకు విచ్చేసిన సందర్భంగా ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనం అందించి నాయకుడు ఎమ్మెల్యే అని అన్నారు. ఎంతోమంది ఎమ్మెల్యేకి ప్రలోభాలు పెడుతూ అధికార పార్టీకి రావాలని ఒత్తిడిలు తేవడం జరుగుతుంది. అయినా కూడా వారి ఒత్తిడి లకు పడవబాలకు లొంగకుండా కష్టకాలంలో కేసీఆర్ వెంటనే నడుస్తానని నమ్ముకున్న ప్రజల కోసం వెన్నంటే ఉండాలని ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క నాయకుడు నేనే ఎంపీ అభ్యర్థిని నేనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని భావించి గ్రామ గ్రామాలలో ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రచారంలో నిర్వహించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపు విషయాలను ప్రజలకు దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించి త్వరలో జరగబోయే మే 13వ తేది నాడు నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలకు కారు గుర్తు పైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్‌దొడ్డి వెంకటరాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌సుభాన్, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి, సాకేత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డంకృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీలు ప్రతాప్, విజయ్, రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, వైస్ చైర్మన్‌బాబర్, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, దౌలు, వైస్‌లు సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ నాయుడు, వీరన్న, దామోదర్, గద్వాల్ టౌన్ పార్టీ అధ్యక్షులు, గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మనాయుడు, ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి, అన్ని మండలాల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, వెంకటన్న, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుసత్యరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, రమేశ్‌నాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, కోడిగుడ్ల సలాం, బాసు హనుమంతు నాయుడు, చక్రధర్‌రావు, సతీష్, షుకుర్, రామకృష్ణ శెట్టి, రాధాకృష్ణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డివైరామన్న, భగీరథ వంశీ, చక్రధర్ రెడ్డి, మోనేష్, హనుమంతు, వెంకటన్నగౌడ్, నవీన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

## మన్యంకొండలో కన్నులపండువలా తిరుచ్చిసేవ

**దేవరకద్ర, మార్చి31 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్మరణ, కాగడాల వెలుతురులో స్వామి వారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేకఅభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చి సేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది శ్రీకాంత్, సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

## బిజెపి పార్టీలో చేరికలు



**వనపర్తి ప్రతినిధిమార్చి 31 ప్రభాతవార్త:** జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో వనపర్తి అధ్యక్షులు బచ్చు రామ్ అధ్యక్షతన రవి ఆధ్వర్యంలో రాజనగరం 12వ వార్డు నుండి 40 మంది యువత బిజెపి పార్టీలోకి రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు ముఖ్య అతిథిగా నారాయణ ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి కండువాతో ఆహ్వానించి నాడు. జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేం ద్రమోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలతో యువకులు పెద్ద ఎత్తున ఆకర్షి తులై పార్టీలోకి వస్తున్నారు. రష్యా ఉక్రెన్ యుద్ధం సమయంలో భారత దేశ పౌరులు దాదాపు 30 వేల మంది యువకులు ఎంబిబిఎస్ చదువు కుంటున్నారు. ఆ సమయంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ యుద్దాన్ని గంటల సమయంలో ఆపి ఆపి మన దేశ యువకులను భారతదేశానికి రప్పించిన ఘనత నరేంద్రమోడి మన భారత దేశమే కాకుండా మన జాతీయ జెండాలు పట్టుకోని ఇతర దేశాలు యువకులు యువతులను బార్డర్ దాటించాడు. అదే నరేంద్ర మోడీ సాధించిన ఘనత, వింగ్ కమాండర్ అభినందన్ బింద్ర పాకిస్తాన్‌లో పడిపోయినప్పుడు రెండు రోజుల్లో భారతదేశం తీసుకురావడం జరిగింది. దాదాపు రెండు మూడు సంవత్స రాల నుండి పెట్రోల్‌డీజిల్ పెరుగుతలేదు. మరల రెండురూపాయలు పెట్రోల్ డీజిల్ మీద తగ్గించినాడు. మహిళా దినోత్సవ సందర్భంగా గ్యాస్ రేట్లను గ్యాస్ సిలిండర్లు పై వందల రూపాయలు రేటు తగ్గించిన ఘనత నరేంద్ర మోడీ ఘనత ఇవన్నీ స్ఫూర్తిగా తీసుకుని భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని యువకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికిరాష్ట్ర కార్యవర్గ సభ్యులుసబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, జడ్పి చైర్మన్‌లోక్‌నాథ్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర ఓబిసి శ్రీశైలం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ కుమారస్వామి, బిజెపి పట్టణ కార్యదర్శులు రాము, రాయన్న, సాగర్, విజయ్, ఉపేందర్, దాసర్ల రవి, రాఘవేంద్ర, రఘు, శివరాములు, దాదాపు 40 మంది కార్యకర్తలు రాజనగరం యువకులు బిజెపిలో చేరడం జరిగింది. ఎంపీ అభ్యర్థి భరత్‌ను గెలిపించాలని పెద్ద ఎత్తున రాజనగరం ఓటు బ్యాంకు తేవాలని యువతకు సూచించడం జరిగింది.

## వివాహాలకు అభిమన్యురెడ్డి ఆర్థిక చేయూత

**రాజాపూర్, మార్చి31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చొక్కంపేట గ్రామానికి చెందిన సాతం యాదయ్య కూతురు అన్నపూర్ణ వివాహానికి రూ. 10 వేలు, మల్లెపల్లి గ్రామానికి చెందిన వడ్డె యాదయ్య కూతురు మేఘన వివాహనికి రూ. 10 వేలు మొత్తం రూ. 20 వేల ఆర్థిక సహాయం అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఆవుల మంద వెంకటేష్, మరాఠి గోపాల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరిగే యాదయ్య, రఘు, చంద్రయ్య, సాయిరాం, లింగం, రామస్వామి, చింటూ, నారాయణరెడ్డి, అల్వాల శ్రీశైలం, వీరస్వామి, అవ రాములు, అల్లె శ్రీశైలం, దండు రంగయ్య, వడ్డెపరశురాములు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎమ్మెల్యే

### తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్‌రామ్‌నాయక్

**బాలానగర్, మార్చి31 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుద్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని తిరుమలగిరి ఎంపిటిసి సభ్యులు వెంకట్‌రామ్‌నాయక్ పేర్కొన్నారు. బాలానగర్ మండలంలోని పలు గ్రామాలలోని తండాలకు ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, తండాల అభ్యున్నతి కోసం పెద్దమొత్తంలో నిధులు విడుదల చేయిస్తున్నారని పలువురు తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెద్దబాయితండా, ఏడుగుట్టల తండా మన్యంగూడ తండా గ్రామ పంచాయతీలకు మంచినీటి సమస్య రాకుండా ముందు చర్యలో భాగంగా ఉమ్మడి తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్రామ్‌నాయక్, ఎమ్మెల్యే ఎస్‌డిఎఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. త్రాగునీటి అవసరాలను తీర్చుటకు పెద్ద బాయితండా గ్రామపంచాయతీకి రెండు లక్షల రూపాయలు, అలాగే మన్యంగూడ తండాలోని జోగ్యానాయక్ తండాలో త్రాగు నీటి అవసరాల కొరకు రెండున్నర లక్షల రూపాయలు, ఏడు గుట్టల తండా నీటి అవసరాలను తీర్చుటకు లక్ష యాభై వేల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి తిరుమలగిరి గ్రామానికి ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఉమ్మడి తిరుమలగిరి ఎంపిటిసి, నేనావత్ వెంకట్‌రామ్ నాయక్‌కు పలువురు తండావాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కల్లేపల్లి నుండితిరుమలగిరి వరకు బిటి రోడ్డు, కల్లేపల్లి మన్యంగూడ తండా, గోరిగడ్డతండా వరకు పెద్ద బాయి తండా నుండి గౌతమ్‌పల్లి తండా వరకు బిటి రోడ్డు వేయుటకు పనులు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే వివరించినట్లు పేర్కొన్నారు. తిరుమలగిరి గ్రామంలో రచ్చకట్ట కార్యక్రమం జరిగిన నాడు మన గ్రామానికి సిసి రోడ్ల కొరకు 25 లక్షలు, స్కూల్ డెవలప్‌మెంట్ కొరకు ఐదు లక్షలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు.

## కానాయపల్లిలో ఘనంగా ఈస్టర్

**కొత్తకోట మార్చి 31 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు అతి పవిత్రంగా ఈస్టర్ పండగను ఆచరించారు . ఆదివారం కొత్తకోట పట్టణ కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో క్రైస్తవులు ఈస్టర్ పండగ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు . ఆదివారం తెల్లవారుజామున క్రైస్తవులు ఎడారి ప్రదేశంకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు . కానాయపల్లి బేతేస్ద ప్రార్ధన మందిరంలో దైవ సేవకులు జాన్ క్రైస్తవులను ఉద్దేశ్యం ప్రసంగించారు . .యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వెయ్యబడి ఆదివారం తిరిగి మరణాన్ని జయించి లేచాడని చెప్పాడు. మనం కూడా యేసుక్రీస్తు మాదిరిగా జీవించాలని ఆయనను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు .అనంతరం గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో 40 రోజులు ఏర్పాటు చేసిన ప్రాథకాల కూడికలో దేవుని కంఠత వ్యాఖ్యతలు చెప్పిన6 మందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం సంఘ కాపరికి దైవసేవకునికి సంఘ పెద్ద ఇజ్రాయిల్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరిశాస్త్రి, సంఘ పెద్దలు పెద్ద కుర్మయ్య, సాయిలు, ప్రభుదాస్, బొజ్జన్న, మిక్సన్, బాలస్వామి, నాగన్న, గాలెన్న తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీలో ఖాళీ అయిన బిఆర్ఎస్ పార్టీ

◆ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న 8 మంది కౌన్సిలర్లు

◆ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా కొనసాగుతున్న చేరికల పర్వం



**వనపర్తి ప్రతినిధి మార్చి31 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ,నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం భారీగా కొనసాగుతుంది. ఈ క్రమంలో ఆదివారం వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు 8 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. 13వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక మహేష్, 20వ వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణ, 7వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు, 26వ వార్డు కౌన్సిలర్ జంపన్న యాదవ్, 23వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి, 19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ, 18వ వార్డు కౌన్సిలర్ సత్యమ్మ, 9వ వార్డు కౌన్సిలర్ భాష నాయ కులు వ్యాపార వేత్త శశి, ఎమ్మెల్యే మేఘారెడ్డి తో పాటు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీఅభ్యర్థిగా బరిలో నిలిచానని తనను వనపర్తి నియోజకవర్గంలోని ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలాఅందరికీ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలకు వనపర్తి ప్రజలు తనను 25 వేల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించారని అదే తరహాలో వనపర్తి నియోజకవర్గం నుంచి 50 వేల మెజారిటీ ఇచ్చి భారీ మెజారిటీతో డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్, కౌన్సిలర్లు వెంకటేష్, విభూది నారాయణ, సత్యం సాగర్, జయసుధ మధు ,లక్ష్మీ రవి యాదవ్, సుమిత్రయాదగిరి, బ్రహ్మంచారి, బండారి చారి, బండారి రాధాకృష్ణ, నాయకులు లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలి

◆ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర పోలీసు బలగాలు

**మాగనూరు, మార్చి 31 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆదివారం సాయంత్రం మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు అయిన వర్కూర్, కొత్తపల్లి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐటిబిపి) కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భం గా మాగనూరు ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజ లంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ఎస్సై తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భావం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై తెలిపారు. కార్య క్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

## నగదు పట్టివేత



నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

**రాజాపూర్, మార్చి31 ప్రభాతవార్త:** బాలానగర్ ప్రధాన రహదారిలో జరిగిన వాహనాల తనిఖీల్లో రూ. 2 లక్షల 39 వేల నగదు పట్టుకున్నట్లు రాజాపూర్ ఎస్సై కె. రవి తెలిపారు. ఆదివారం బాలానగర్ మండల పరిధిలోని ఓ పెట్రోల్ పంపు సమీపంలో ఎన్‌హెచ్ 44 పై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ నుంచి అనంతపురం వెళ్తున్న డిసిఎం వ్యాన్ తనిఖీ చేయగా అందులో రూ. 2 లక్షలు 39 వేల నగదు ఉండడంతో ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఒకవ్యక్తి రూ. 50 వేల కంటే ఎక్కువగా నగదు తీసుకెళ్ల కూడదు. ఈ నిబంధన మేరకు ఆ వ్యక్తి వద్ద రూ. 2 లక్షల 39 వేలు ఉండడంతో ఆ నగదును స్వాధీనం చేసుకుని అతనికి రశీదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అతను సరైన ఆధారాలు చూపిస్తే వారికి నగదు తిరిగి ఇవ్వడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

### ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపాజి వెల్లడి

**బాలానగర్, మార్చి31 ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని ఆరు గురిపై కేసులు నమోదు చేయడం జరిగిం దని బాలానగర్ ఎస్సై తిరుపాజీ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున రాజాపూర్ మండల పరిది .లోని మల్లెపల్లి గ్రామ వాగునుంచి బాలానగర్ మండలానికి తరలిస్తుండగా మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడం జరి గిందని, అలాగే యాజమాన్యులపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిది, మార్చి 31, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు నందు జామి య్ మజీద్‌లో ఇఫ్తార్ విందులో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ యొక్క ఇఫ్తార్ పార్టీలో అన్వర్‌మౌలానా, మునీరుద్దీన్, అనిష్, ఖమ్మర్ మియా, ఇమ్రాన్, బాబా మరియు వార్డులో ఉండే మైనార్టీ సోదరులు తో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బికృష్ణ, డి. కిరణ్ కుమార్ జింకలకృష్ణయ్య జింకల రాజు వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**రాజాపూర్, మార్చి 31 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జి రుక్మారెడ్డి, రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్యయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని దశ, నిర్దేశ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి రుక్మారెడ్డి, రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

